http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 6 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# రియల్ ఎస్టేట్... ఢమాల్

## ప్లాట్ కొనుడు తప్ప ఇల్లు కట్టుడు లేదు.

ముఖ్యంగా ఇక్కడ ప్రధానంగా చర్చించుకోవాల్సిన విషయం జిల్లా కేంద్రంలో ఒక ప్లాట్ ఉందని చెప్పుకోవడానికి ఉద్యోగస్తులు , రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్తులు దాచుకున్న డబ్బులు, ప్లాట్లపైన ఇన్వెస్ట్ చేశారు. అవసరానికి అమ్ముకోవచ్చు, లేదా తమ పిల్లలకు ఇవ్వవచ్చు అనే ఆలోచన తప్ప ప్లాటు కొన్న వెంటనే గృహ నిర్మాణం చేపట్టాలని ఆలోచన చాలా తక్కువ మంది చేయడం, రీసెలర్లు భూముల అమ్మకానికి వినియోగదారునికి లేనిపోని ఆశలు పెట్టి మసిపూసి మారేడు కాయ చేసి ఒకసారి అమ్మిన ప్లాట్ లో ఎంతోకొంత కొంత లాభం చూసుకుని ఒకరి నుంచి మరొకరు మళ్లీమళ్లీ అమ్మి రిసెలర్లు లబ్ధి పొందుతున్నారు. అది కాస్త ఇప్పుడు ప్లాట్స్ రేట్లు పెరిగి తడిసి మోపడై నిజమైన వినియోగదారుడు ఒక ప్లాట్ కొనలేని పరిస్థితికి దారి తీసింది. అంటే రియల్ ఎస్టేట్ రంగం పేపర్ మీద తప్ప ఫిజికల్ గా అభివృద్ధి చెందిన దాఖలు చాలా తక్కువ. ఒక్క ఫ్లాట్ పలుమార్లు ఒకరి నుంచి మరొకరు అమ్ముడు కొనుడు తప్ప అంతకుమించి ఒరిగిందేమీ లేదు అనేది ఇప్పుడు ప్రధానంగా గ్రహించాల్సిన విషయం.

మరిన్ని వివరాలు రేపటి సంచికలో

...చేగొండ రవికుమార్ యాదవ్.

ఖద్దరుచొక్కా... తెల్లకారు.

రియల్ ఎస్టేట్...! రీ సేలింగ్...!!

"ప్లాట్స్ కొనుడు తప్ప ఇల్లు కట్టుడు లేదు".

**అగ్నిధార స్పెషల్ రిపోర్ట్**



అగ్నిధారన్యూస్ పెద్దపల్లిజిల్లా

పెద్దపల్లి జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం రోజురోజుకు కుదేలవుతుంది. సాధారణ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జోరు మీదున్న రియల్ ఎస్టేట్ రంగం అనంతరం తిరోగమనానికి చేరింది . అమ్మేవారు తప్ప కొనేవారు కరువయ్యారు. రెండేళ్ల ముందు జోరుగా సాగిన రియల్ ఎస్టేట్ దందా ఇప్పుడు మందగించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా ( నాలా ) మార్చడానికి నాడు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ చెక్కర్లు కొట్టేవారు, ఫ్లాట్లు అమ్మేవారు, కొనేవారు, రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ బిజీ బిజీగా తిరిగేవారు. నేడు ఆ పరిస్థితికి భిన్నంగా ఆఫీసులు వెలవెల బోతున్నాయి. రియల్ దందా "ముందుకు పోదు, వెనుకకు రాదు" అన్న చందంగా తయారైంది. రియల్ ఎస్టేట్ దందా ముమ్మరంగా సాగిన సమయంలో ఎకరానికి లక్షలు, కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి, వెంచర్లుగా మార్చి పక్కన పెట్టిన రియాల్టర్లు, నేడు భూముల కొనుగోలు ఆశించిన విధంగా లేదు.

**ఖద్దరు చొక్కా తెల్ల కారు**

రియల్ ఎస్టేట్ వ్యాపారి అనగానే "ఖద్దరు చొక్కా తెల్ల కారు" మెడలో బంగారు గొలుసులు వేళ్ళకు ఉంగరాలు ఇది గుర్తుకొస్తాయి.. అంటే వాళ్లు ఎంతోకొంత ధనవంతులనే ధర్పం కనబడుతుంది.ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ చేసేవారు చోటా మోటా రాజకీయ నాయకులై ఉంటారు, అనేది ఇది జగమెరిగిన సత్యం. ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేదు. ఏపార్టీ అయినా కావచ్చు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని రియల్ ఎస్టేట్ చేసే వాళ్ళు ఉన్నారు..! రియల్ ఎస్టేట్లో సంపాదించి రాజకీయాల్లోకి వచ్చిన వాళ్ళు ఉన్నారు...!! అంటే ప్రత్యక్షంగానో పరీక్షంగానో రాజకీయాలకు రియల్ ఎస్టేట్ రంగానికి అవినవభావ సంబంధం ఉంటుంది. రెండేళ్ల క్రితం సజావుగా సాగిన రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమాంతం రియల్ ఎస్టేట్ రంగం ఢమాల్ అయిందని రియాల్టర్లు వాపోతున్నారు.

**అమ్మకాలు ఎక్కువ కొనుగోళ్లు తక్కువ..**

సాధారణ ఎన్నికలకు ఆరు నెలల ముందు చోట మోట నాయకులు మొదలుకొని బడా నాయకుల వరకు రియల్ ఎస్టేట్ తో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న అన్ని పార్టీల నాయకులు ప్రజలను ప్రసన్నం చేసుకోవడం కోసం లిక్విడ్ మనీ చేతిలో ఉంచుకోవడం, ఏ ప్రభుత్వం వస్తుందో తెలియక. రియల్ ఎస్టేట్ రంగం ఏవిధంగా ఉంటుందో తెలియక మరి కొంతమంది. రియల్ ఎస్టేట్ రంగం వైపు మొగ్గ చూపలేదు. దానికి తోడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ హైడ్రా దెబ్బకు రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా ఉలికిపడింది. కొనుగోలుదారుడు భూమి కొనాలంటే గుండెల్లో గుబులు కలిగే విధంగా తయారయింది. ప్రభుత్వ భూమేదో, ప్రైవేట్ భూమేదో, తెలియని పరిస్థితి, దానికి తోడు ఒకే భూమిని కొందరు రియాల్టర్లు ఇద్దరు,ముగ్గురు కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ చేయడం, మరికొందరు అక్కడక్కడ ప్రభుత్వ భూములను కూడా అమ్మకానికి పెట్టడమే కారణమైంది. గడిచిన 10 సంవత్సరాలలో రియల్ ఎస్టేట్ రంగంలో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. నాడున్న రేట్లకి, నేడున్న ధరలకు పొంతన లేకుండా పోయింది. నాడు లక్షల పలికిన భూమి నేడు కోట్లు పలుకుతుంది.ఈ ప్రభావం ఒకప్పుడు పట్టణ ప్రాంతంలోనే ఉండేది కానీ అది కాస్త పల్లెలకు పాకడంతో లక్షల్లో ఉన్న వ్యవసాయ భూముల రేట్లు కోట్లకు ఎగపాకింది.. కోట్లు పెట్టి కొనుగోలు చేసిన భూములను నేడుకొనే వాళ్ళు కరువయ్యారు.

**రియల్ ఎస్టేట్..! రీ సేలింగ్...!!**

పదేళ్ల కింద రియాల్టర్ దగ్గర వినియోగదారుడు ఒక ఫ్లాట్ మూడు నుంచి. ఐదు లక్షలు పెట్టి కొంటె అదే ప్లాట్ నేడు 30 నుంచి 40 లక్షలకు అమ్మకానికి పెడుతున్నాడు. భూముల ధరలు తక్కువ ఉన్న సమయంలో కొన్న ప్లాట్లు నేడు వినియోగదారులు అమ్మకానికి పెడుతున్నారు. పెద్దపల్లి జిల్లా ప్రకటించిన తర్వాత అన్ని మండల కేంద్రాలలో ముఖ్యమైన ప్రదేశాలు, ప్రధాన రహదారులతోపాటు జిల్లా కేంద్రంలో ఒక్కసారిగా రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. కలెక్టరేట్ చుట్టూ అలాగే జిల్లా ప్రధాన కార్యాలయాల చుట్టూ భూముల ధరలు ఆకాశాన్నంటాయి. రియల్ ఎస్టేట్ రంగం మరింత విస్తరించింది. కొనుగోలు జోరుగా సాగాయి. రియల్ ఎస్టేట్ తో పాటు, రీసెలింగ్ కూడా బాగానే ఉండేది.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలం పెద్ద కలవల పెద్దకల్వల గ్రామంలోని నోబెల్ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కస్పాండెంట్ మోహన్ రాజా మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే క్రమశిక్షణతో మెలగాలని ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకుని చదివితే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు ఆత్మీయంగా తమ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవ గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రణీత, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నా ప్రసాదం





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం దగ్గర మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీ వాసులు అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు పాల్గొని ప్రారంభించడం జరిగింది ఈసందర్భంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ, గత 15 సంవత్సరాల నుండి అన్ని కులాల వారు ప్రగతి యువజన సంఘం సభ్యులుగా ఉంటూ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తూ ప్రతి ఒక్క గ్రామ యువతకు మరియు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని మాకు చాలా గర్వకారణంగా ఉంది అన్నారు. కార్యక్రమంలో మార్చాల గ్రామ పెద్దలు మరియు యువజన సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లు బాగున్నాయి

**నియోజకవర్గ ప్రజలందరూ సు:ఖ సంతోషాలతో ఉండాలి.**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్** పురపాలక సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ( ఎల్లమ్మ గుండమ్మ చెరువు )పైన జరుగుతున్నటువంటి గణనాథుల నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సిబ్బంది వేద పండితులచే మంత్రోత్సవలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే విజయ రమణారావు గణనాధునికి మొదటి పూజ అనంతరం నిమజ్జనం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిది రోజులగా దీప,ధూప, నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలందుకొని నేడు గంగమ్మ ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రజలందరినీ సు:ఖ సంతోషాలతో పాడి పంటలతో చల్లగా చూడాలని ఆగణనాథుని వేడుకుంటున్నాను అన్నారు. అలాగే చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సాయంకాలం వేల ఆహ్లాదకరమైన వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేసుకోవాలని మున్సిపల్ పోలీస్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పై మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,ఎలక్ట్రిసిటీ ఎస్సీ గంగాధర్, తహసిల్దార్ రాజయ్య,సిఐలు ప్రవీణ్ కుమార్,అనిల్ కుమార్,ఎస్ఐ లు లక్ష్మణరావు,మల్లేష్ ఎంఏఈ సతీష్, ఆర్ ఓ మనోహర్ మున్సిపల్ సిబ్బంది,మెడికల్ సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఐమాక్స్ లైట్లు ప్రారంభం




**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని చూపునుంతల గ్రామంలో ఎంపీ మల్లురవి నిధుల నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామంలో ఐమస్ట్ లైట్లు మంజూరు కావడం జరిగింది.మంజూరైన లైట్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్, కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు మాజీ సర్పంచ్ రఘుపతి కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు జంగయ్య శ్రీశైలం గౌడ్ శ్యామ్ లాల్ చెన్నయ్య రామకృష్ణయ్య గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు,మేకలకు పురు వ్యాధి నివారణకు టీకాలు వేసిన పశు వైద్య సిబ్బంది



**అగ్నిధారన్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని శంషాద్దీన్ పూర్, హస్నాబాద్ గ్రామాలలో శుక్రవారం గొర్రెలకు, మేకలకు సోకె పురు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా గ్రామాల్లోని 692 గొర్రెలు, మేకలకు టీకాలు వేయడం జరిగిందని,ఈ టీకాల శిబిరం ఈనెల 15వ తేదీ వరకు పలు గ్రామాలలో కొనసాగుతుందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి పాండ్యన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎల్ ఏ ఎస్ సుకేశ్ పాల్,ఎంఏ ఘని ఓఎస్, యాదమ్మ ఓఎస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సన్నిధిలో జూపల్లి కృష్ణారావు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి కాంచీపురం కామాక్షి శక్తి పీఠం అమ్మవారి నీ దర్శించుకున్న వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు, సురభి వెంకటేశ్వర రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని బాధలు ఉన్నా స్వామి వారిని దర్శనం చేసుకుంటే అన్ని తొలగుతాయని, స్వామి వారి ఆనంద నిలయంలో అడుగు పెడితే మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆ ఏడుకొండల స్వామి అనుగ్రహం భక్తులపై ఎప్పడు ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు

**క్లిష్టమైన ఆపరేషన్లు చేస్తున్న జిల్లా ఆసుపత్రి వైద్యులు.**


**హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్.**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలం గోపయ్య పల్లి గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే ప్లంబర్ కార్మికుడు ప్లంబింగ్ పని చేస్తూ కట్టర్ వల్ల అతని ఎడమ పాదం శుక్రవారం తెగిపోయి లోపల నరాలు తెగి మొత్తం పాదం నుజ్జు నుజ్జు అయింది. కుటుంబ సభ్యులు వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు గాయం చాలా జటిలంగా ఉంది శస్త్ర చికిత్స చేయడం చాలా రిస్క్ తో పడుకున్నదని హాస్పిటల్ వైద్యులు గ్రహించారు. అయినప్పటికి ప్రభుత్వ హాస్పిటల్ పై ప్రజలకు నమ్మకం కల్పించే క్రమంలో, హాస్పిటల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్, సూచనతో ఎముకల వైద్య నిపుణులు డా. కె. శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి ఆ పేషెంట్ కు తెగిన నరాలను అతికించి, విరిగిన ఎముకలను సరి చేయడం జరిగింది. ఇలాంటి అరుదైన కష్టమైన ఆపరేషను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం, సంతోషకరమైన విషయం. పెద్దపల్లి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలను వినియోగించుకోవాలి అని అస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అరుదైన శస్త్ర చికిత్స చేసిన డా. కె. శ్రీనివాస్ రెడ్డి డా. కృష్ణవేణిల వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.

## గురువులకు ఘనంగా సన్మానం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో నివసిస్తున్న ప్రసిద్ధ కామర్స్ లెక్చరర్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ మా గురువర్యులు గోవిందు సుధాకర్ ని వారి శిష్యులైన ప్రిన్సిపాల్ సదానందం గౌడ్ మరియు ప్రిన్సిపాల్ సత్యం కలిసి వారి స్వగృహంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ లెక్చరర్ సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనది, ఏ స్వార్ధం లేకుండా ఏమీ ఆశించకుండా తనను మించిన వారు తన శిష్యులు కావాలనీ మనసారా దీవించే విశాల హృదయం గురువులది అన్నారు. చరిత్రలో బృహస్పతి విశ్వామిత్రుడు, గౌతమ బుద్ధుడు,పరషురాముడు ద్రోణాచార్యులు రామకృష్ణ పరమాంస , మహాత్మా జ్యోతిరావు పూలే ప్రసిద్ధి చెందిన గురువులుగా కీర్తి కెక్కారని సుధాకర్ అన్నారు. అనంతరం సదానందం గౌడు మాట్లాడుతూ ప్రతి శిష్యుడు గురువు బోధనలతో జ్ఞానాన్ని సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గురువును స్మరించుకోవడం, సన్మానించడం మన ధర్మం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యం ,వంశీ కృష్ణ శర్మ, నిరంజన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ జన్మదిన వేడుకలుు




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్ గారి జన్మదిన వేడుకలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్, చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కొలేటి మారుతి,రంగు సత్యనారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ రఫీక్, కిషన్ రెడ్డి, ముస్తాక్, కిష్ణమూర్తి, బొల్లపల్లి తిరుపతి,ఇనగంటి మురళి, మహేష్ గౌడ్,ప్రభాకర్ రావు, కుక్క రవి,లక్ష్మిరాజాం, నర్సయ్య గౌడ్, నర్సయ్య, గోడిసేలా స్వామి,మహమ్మద్ ముజహిద్,సత్యం తదితరులు జన్మదిన వేడుకలు పాల్గొన్నారు

## నిత్యవసర సరుకులు అందజేత



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నివసిస్తున్న బూర్ల వెంకటి 90సం.రాలు అనారోగ్యంతో మరణించినగా ఇతని కుటుంబానికి సుందరం ఫౌండేషన్ తరపున 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, కుక్క ప్రసాద్ లతో పాటు బంగారు గట్టయ్య, బంగారు మహేష్, నామని రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ అరుదైన శస్త్ర చికిత్స



**అగ్నిదార గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 05** సామాన్యుడి అస్త్రం గోదావరిఖని గత కొంతకాలంగా కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న రాకేష్ ఖన్నాకు హైదరాబాద్ సోమాజిగూడ లోని యశోద ఆసుపత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నివేద్ రావు వైద్య పరీక్షలు చేసి ఆపరేషన్ సక్సెస్ చేశారు. నూతన వైద్య విధానం ఏఐతోనే సాధ్యమైందని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని లోటస్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ నివేద్ రావు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన రాజేష్ ఖన్నా కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. అయితే తన మిత్రుని సూచనల మేరకు హైదరాబాద్ సోమాజిగూడ ఆస్పత్రిలో తనను కలిసి తను ఎదుర్కొంట వారిపై వివరించారు. దీంతో అధునాతన డావెన్సీ క్సీ రోబోటిక్ సర్జికల్ సిస్టం ద్వారా కిడ్నీలో ఉన్న సిస్టుల ను తొలగించినట్లు తెలిపారు. తద్వారా రోగి రెండు రోజుల్లో కోలుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. తద్వారా రోగి రక్త ప్రసరణ, బీపీ, అవయవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్ఫెక్ట్ అయ్యాడని పేర్కొన్నారు. అత్యధిక శస్త్ర చికిత్స నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానంతో క్యాన్సర్ నుండి సంరక్షించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేడియాలజిస్ట్ శివ ప్రణీత్, డాక్టర్లు పాల్గొన్నారు.

